అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

సమీక్షలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జనవరి 31: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. బుధవారం ఐడీఓసీ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ రహదారులు, రైల్వే మూడోలైన్, దేవాదుల ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ రెండో స్టేజీ పనులను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ నుంచి ఖమ్మం వరకు(163-జీ), కురవి నుంచి ఖమ్మం వరకు (365-ఏ), తొర్రూరు నుంచి బయ్యారం నెర్రూనగర్ వరకు (930-పీ) చేపడుతున్న జాతీయరహదారుల పనులు, రైల్వే మూడో లైన్ కోసం భూసేకరణ, నష్టపరిహారం కురవి, గార్ల మండలాల ఆర్ఓబీ పనులు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ పెద్దవంగర మండలం పోచంపల్లిలో చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు ఎస్సారెస్పీ సెకండ్ స్టేజీ పనుల్లో భూసేకరణకు పరిహారం అందించాలన్నారు. మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, రోడ్లు, భవనాల శాఖ ఈఈ తానేశ్వర్, జాతీయ రహదారుల అధికారి యుగేంధర్, నీటిపారుదల శాఖ అధికారి వెంకన్న, కలెక్టరేట్ సెక్షన్ అధికారి ఫిరోజ్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్
- కేసముద్రం విలేజీలో గోదాము ప్రారంభం
- హాజరైన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

గోదాము శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు

కేసముద్రం, జనవరి 31: రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని కేసముద్రం విలేజీలో కేసముద్రం సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.50లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాము, కల్వలలో రూ.5లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, రూ.1లక్షతో నిర్మించిన శ్మశానవాటికను బుధవారం ప్రారంభించారు. డీసీసీబీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గోదాము నిర్మాణానికి స్థలాన్ని అందించిన దాత సంకపల్లి నారాయణరెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రెండు, మూడు నెలల్లో ఏకకాలంలో రూ.2లక్షల రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వెన్నంటే ఉంటుందన్నారు. ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.

అడిగిన రైతులందరికీ రుణాలిచ్చాం : డీసీసీబీ చైర్మన్ మార్నేని

అడిగిన రైతులందరికీ రుణాలు ఇచ్చామని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముఖ్య పట్టణాల్లో కొత్తగా డీసీసీ బ్రాంచిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో వరంగల్ జిల్లాలో 16 డీసీసీబీ బ్రాంచిలు ఉండగా అదనంగా 34 ఏర్పాటు చేశామని, ఈ క్రమంలో కేసముద్రంలోనూ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు క్రాప్‌లోన్ తోపాటు కర్షక మిత్ర రుణాలు, డెయిరీ, పౌల్ట్రీ రుణాలు, వ్యవసాయ పనిముట్లకు రుణాలు అందించామని తెలిపారు. వ్యాపారులకు పీఎంఈజీపీ ద్వారా సబ్సిడీపై రుణాలు అందించామన్నారు. డీసీసీబీ ద్వారా రుణాలు తీసుకున్న 400 మంది విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్నారని తెలిపారు. కమర్షియల్ బ్యాంక్‌ల కంటే డీసీసీబీలో డిపాజిట్‌లపై ఎక్కువ వడ్డీ ఇస్తున్నామని తెలిపారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, సర్పంచ్‌లు గంట సంజీవరెడ్డి, ఎన్నమల ప్రభాకర్, డీసీవో ఖుర్షిద్, మార్క్‌ఫెడ్ డీఎం శ్యామ్, సింగిల్ విండో చైర్మన్ దీకొండ వెంకన్న, వైస్ చైర్మన్‌లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ సట్ల వెంకన్న, గంట అశోక్‌రెడ్డి, డీసీసీబీ నోడల్ అధికారి రజిత, చైర్మన్ సింధు, గుగులోత్ దస్రూనాయక్, బండారు వెంకన్న, ఎదళ్ల యాదవరెడ్డి, రాహుల్, పోలెపల్లి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో మాట్లాడుతున్న జిల్లా హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ

జిల్లాలో 6,600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు

మహబూబాబాద్, జనవరి 31: జిల్లాలో 6,600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోందని జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ తెలిపారు. బుధవారం యాసంగిలో పంటల నమోదుపై మహబూబాబాద్ రైతువేదికలో ఉద్యాన అధికారితోపాటు వ్యవసాయ జేడీఏ లక్ష్మీనారాయణతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో వ్యవసాయ, ఉద్యానవన పంటలు సాగు పూర్తయ్యిందని తెలిపారు. ఈ పంటలను సర్వే నంబర్ల వారీగా నమోదు చేయాలని సూచించారు. ఏడీఏ శోభన్‌బాబు, ఏడీఏ టెక్నికల్ రాజనరేందర్, ఏవో టెక్నికల్ సారయ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

భూమిని అప్పగించాలని వినతి

గార్ల, జనవరి 31: ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఇచ్చిన తమ భూమిని అప్పగించాలని కోరుతూ బుధవారం జాయింట్ కలెక్టర్‌కు బాధిత రైతులు తేజావత్ హసలి, తేజావత్ బాబురావు వినతిపత్రం అందజేశారు. మండలంలోని బాలాజీతండాకు చెందిన తేజావత్ హసలి, తేజావత్ బాబురావు సర్వేనంబర్ 75లో గల 4.20ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. అదే గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధబోయిన సమ్మయ్య అనుచరులతో వచ్చి అది తమ భూమి అంటూ సాగుచేసిన మిరప పంటను కొన్ని నెలల కింద ధ్వంసం చేశారు. దీంతో బాధిత రైతులు హసలి, బాబూరావు మిరప తోటను ధ్వంసం చేసిన సమ్మయ్యపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఇరువర్గాల రైతులను ఎస్సై పిలిపించి తహసీల్దార్ స్వాతి బిందును వివరణ కోరగా సర్వే రిపోర్ట్ ఆధారంగా ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

పెద్దవంగర, జనవరి 31: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో నిర్మించిన పల్లె దవాఖానల్లో వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ మహేందర్, ఏవో కుమార్‌యాదవ్, హార్టికల్చర్ అధికారి రాకేశ్ పాల్గొన్నారు. కాగా, పెద్దవంగర మండలంలోని గంట్లకుంటలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి సాధించాయన్నారు. ప్రతి గ్రామంలో రూ.20లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించారని తెలిపారు. సర్పంచ్ భాస్కర్‌రావు, ఎంపీటీసీ అనురాధ, ఉపసర్పంచ్ పాషా, వడ్డెకొత్తపల్లి సర్పంచ్ ప్రవీణ్‌రావు, యాదగిరిరావు, నెర్రూ నాయక్, సుధీర్‌కుమార్, పూర్ణచందర్, అక్తర్‌పాషా పాల్గొన్నారు.

గోల్‌బొడ్కతండా జీపీ ప్రారంభం

నర్సింహులపేట, జనవరి 31: మండలంలోని గోల్‌బొడ్కతండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, సర్పంచ్ బాదావత్ సరోజా కిషన్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. నాయకుడు టేకుల యాదగిరెడ్డి, వార్డు సభ్యులు అమ్మి, దేవ్‌సింగ్, శిరిష, బిబీ, సరోజ, వెంకన్న నాయకులు లక్ష్మణ్, వెంకన్న, వీరన్న, రమేశ్, ప్రకాశ్ నాయక్ ఉన్నారు.

సమస్యలపై నిరంతర పర్యవేక్షణ

తొర్రూరు, జనవరి 31: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పర్యవేక్షిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తెలిపారు. వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కమిషనర్ సరస్వతితో కలిసి బుధవారం 1 నుంచి 4 వార్డుల్లో కౌన్సిలర్లతో కలిసి పారిశుధ్య పనుల నిర్వహణ, తాగునీటి సమస్యలు, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. 1వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, 2వ వార్డు అరుణోదయ కాలనీలో దెబ్బతిన్న పైపులైన్ మరమ్మతులను, 3, 4 వార్డుల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజ, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపా, ధరావత్ సునీత జైసింగ్, మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్లు కిరణ్, కనకరాజు, జవాన్లు వెంకన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుల ఈ కేవైసీకి 29 ఆఖరు

మహబూబాబాద్, జనవరి 31: రేషన్ కార్డుల ఈ కేవైసీకి ఈ నెల 29 ఆఖరు అని ఫౌర సరఫరాల అధికారి రాజేందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చౌకధరల దుఖాణాలకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఆహారభద్రత కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హామీలు వెంటనే నెరవేర్చాలి

దంతాలపల్లి, జనవరి 31: కాంగ్రెస్ ఎన్నికల ముందు నిరుద్యోగ విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ త్వరగా ఇవ్వడంతోపాటు 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని కోరారు. వెంకన్న, అశోక్, ప్రశాంత్, నాగయ్య, శ్రావణ్, సురేందర్, వెంకన్న పాల్గొన్నారు.

పల్టీ కొట్టిన బొలెరో ట్రాలీ

దంతాలపల్లి, జనవరి 31: ప్రమాదవశాత్తు రోడ్డుపై బొలెరో ట్రాలీ పల్టీ కొట్టింది. ఖమ్మం నుంచి కాజీపేటకు డీజిల్ డ్రమ్ములతో వెళ్తున్న బొలెరో ట్రాలీ వాహనం దంతాలపల్లి శివారులోని కాటన్ మిల్లు ఎదుట రోడ్డుపై ఉన్న పత్తి వాహనాలను తప్పించబోయి ప్రమాదవశాత్తు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాలీడ్రైవర్ నాగరాజు స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

సామాజిక తనిఖీపై ప్రజావేదిక

దంతాలపల్లి, జనవరి 31: ఉపాధి పథకంలో ద్వారా చేపట్టిన పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలపై బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి అధ్యక్షతన ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో 2021 అక్టోబర్ నుంచి 2023 మార్చి వరకు రూ.4.95కోట్లతో చేసిన పనులపై వారం రోజులపాటు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించగా ప్రజావేదికలో వివరాలను చదివి వినిపించారు. అడిషనల్ పీడీ శాంతకుమారి సుమారు రూ.1,89,488 బిల్లులు చూపకపోవడంతో రికవరీ చేయనున్నట్లు తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏవీవో యాకయ్య, ఎస్ఆర్పీ రాజు పాల్గొన్నారు.

12న నూతన ఎంపీపీ ఎన్నిక

గార్ల, జనవరి 31: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిబ్రవరి 12వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఆర్డీవో అలివేలు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ పదవి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 12న ఎంపీటీసీల సమక్షంలో నూతన ఎంపీపీ ఎన్నిక ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ స్వాతి బిందు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై సదస్సు

మహబూబాబాద్, జనవరి 31: మున్సిపాలిటీ కార్యాలయంలో నులిపురుగుల నివారణ అవగాహన సదస్సు బుధవారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ కటంగూరి ప్రసన్నారాణి పాల్గొన్నారు. ఈనెల 12న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు చిన్నారులకు మాత్రలు అందించాలని సూచించారు. పోతరాజు రాజు, మార్నేని శ్రీదేవి, కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్, మెప్మా డీఎంసీ విజయ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

మున్సిపల్ కమిషనర్ సరస్వతికి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

తొర్రూరు, జనవరి 31: కేంద్రం అనుసరిస్తున్న కార్పొరేట్, మత తత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి, సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ పిలుపునిచ్చారు. సమ్మె నోటీసులను బుధవారం మున్సిపల్ కమిషనర్ సరస్వతికి అందజేశారు. వారు మాట్లాడుతూ మోడీ సర్కారు పదేళ్లలో కార్మికులకు రక్షణ కల్పించలేదని, ఉద్యోగ, ఉపాధి భద్రత గాలికి వదిలేశారని అన్నారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోవటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బుట్టదాఖలు చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతోందని ఆరోపించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు పాడ్యా బీకు, యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ అధ్యక్షుడు వెంకటరామనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు మహేందర్, కోశాధికారి అర్వపల్లి వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి రాజశేఖర్, మహేశ్, శేఖర్, వెంకన్న, రామ్మూర్తి, శ్రీకాంత్, నర్సమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు, జనవరి 31: ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాతా మోతీలాల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా తొలిసారి హాజరైన ఎమ్మెల్యేను ఎంపీపీతో పాటు ఎంపీడీవో రోజారాణి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం సన్మానించారు. రైతుబంధు డబ్బులు ఇంకా పడలేదని, ఎప్పుడు వస్తాయని చిర్రకుంటతండా సర్పంచ్ నూనావత్ శాంతి ప్రశ్నించారు. గాజులగట్టులో పీహెచ్‌సీ భవన ప్రారంభోత్సవానికి బుధవారం ఆహ్వానం పంపకపోవడంతో వైద్యుల తీరుపై ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏదైనా కార్యక్రమం చేస్తే తమకు సమాచారం ఎందుకు ఇవ్వడంలేదని తహసీల్దార్ అశోక్‌కుమార్‌ను ఎంపీటీసీ బోడ కిషన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే కలుగజేసుకుని పార్టీలకతీతంగా అధికారులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని, మరోసారి ఇలాంటివి ఉత్పన్నం కావద్దన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గుండెంగ ఎంపీటీసీ కిషన్ అన్నారు. చిన్న చిన్న స్తంభాలతో ఇబ్బందులు ఎదురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని అప్పరాజుపల్లి ఎంపీటీసీ విజయ చెప్పారు. తీగలవేణిలో పట్టా భూమిని విరాళంగా ఇచ్చేందుకు గిరిజన రైతులు ఆసక్తిగా ఉన్నారని, అందులో ఏకలవ్య పాఠశాల నిర్మించాలని ఎంపీటీసీ కత్తి స్వామి కోరారు. వట్టివాగు సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు సహకరించాలని ఎమ్మెల్యే ఫారెస్టు అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను గుర్తించి సభలో అధికారుల ముందు ప్రస్తావించాలన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్నందున వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రోజారాణి, తహసీల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, ఎంపీటీసీ వాసుదేవరెడ్డి, కవిత, సరిత, రాధిక, రమ, ప్రవళ్లిక, సర్పంచ్‌లు సుధాకర్, మౌనిక, సంధ్యా సూర్యనారాయణ, భవానీ పాల్గొన్నారు.

బోడగుట్ట జీపీ ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని బోడగుట్టతండాలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ బుధవారం ప్రారంభించారు. అనంతరం పదవీ కాలం ముగిసిన సర్పంచ్, వార్డ్ మెంబర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ అజ్మీరా సత్యమ్మ కిషన్‌నాయక్, సురేష్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్ర భవనం..

గూడూరు: మండలంలోని గాజులగట్టులో రూ.16లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ పడిగె వసంతా రమేశ్, వైస్ ఎంపీపీ వీరన్న, ఉప సర్పంచ్ వెంకన్న, వార్డు సభ్యురాలు అరుణ పాల్గొన్నారు.

వెంకన్నస్వామి హుండీ ఆదాయం రూ.1,11,487

నర్సింహులపేట, జనవరి 31: మండల కేంద్రంలోని ఇంద్ర కీలాద్రిపై వేంచేసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం హుండీ ఆదాయం పర్యవేక్షకురాలు కవిత సమక్షంలో లెక్కించారు. సెప్టెంబర్ 2023లో రూ.78వేలు రాగా ఐదు హుండీల ఆదాయం రూ.1,11,487 సమకూరినట్లు తెలిపారు. ఈవో వేణుగోపాల్, సిబ్బంది శేఖర్, అర్చకులు శ్రీనందనాచార్యులు, రామచార్యులు, జిల్లా కేంద్రానికి చెందిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

క్రైమ్ రివ్యూలో మాట్లాడుతున్న ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్

మహబూబాబాద్, జనవరి 31: సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను ఛేదించాలని ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్యతో కలిసి నెలవారీ నేర సమీక్ష, పోలీస్ స్టేషన్‌ల వారీగా పెండింగ్ కేసులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టుపై సమగ్రంగా సమీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌ల వారీగా అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులు తగ్గించాలని సూచించారు. క్రైమ్ అగనెస్టు ఉమెన్, బాలికల మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్‌పీసీ కేసుల్లో పురోగతి సాధించాలన్నారు. పోక్సో, రేప్ కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని ఆదేశించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. డీఎస్పీలు తీర్థాల సత్యనారాయణ, వెంకటేశ్వరబాబు, విజయ్‌ప్రతాప్, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలాజీ వరప్రసాద్, డీసీఆర్‌బీ సీఐ ఇస్లావత్ శ్రీనివాస్, ఐటీ సెల్ సీఐ నరేందర్ పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి

గద్దర్‌కు నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు, జనవరి 31: ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు గద్దర్ జయంతి బుధవారం జరిగింది. దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహబూబాబాద్‌లో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గద్దర్‌కు నివాళులు అర్పించారు. గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్‌నాయక్, గుగ్గిళ్ల పీరయ్య, హరినాయక్, హుస్సేన్‌నాయక్, బాలరాజు పాల్గొన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంతో పాటు శ్రీరామగిరి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ మాల మహానాడు నాయకులు గద్దర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. అశోదభాస్కర్, కారం ప్రశాంత్, మాదరి ప్రశాంత్, దాసరి ప్రకాశ్, శ్రీను, మద్దెల రమేశ్, బాణాల సంజీవ, శ్రీకాంత్, వీరన్న, రవి, శ్రీరామగిరి ఎంపీటీసీ ఆదూరి సుభాషిణీ కళాధర్ రాజు, గొల్లపల్లి ప్రభాకర్, మోష, భిక్షపతి, రవి పాల్గొన్నారు.

సోలార్ లైట్లకు రూ.2.30 లక్షలు మంజూరు

చిన్నగూడూరు, జనవరి 31: మండలంలోని మన్నెగూడెంకు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.2.30 లక్షలు మంజూరు చేసినట్లు కేసముద్రం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బంటు ఉపేందర్ తెలిపారు. బుధవారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సోలార్‌లైట్లు ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు వెంకట్, రామకృష్ణ ఉన్నారు.

వైస్ ఎంపీపీ, సొసైటీ చైర్మన్ మధ్య వాగ్వాదం

బయ్యారం మండల సభలో ఘటన

వాగ్వాదానికి దిగిన వైస్ ఎంపీపీ గణేశ్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

బయ్యారం, జనవరి 29: మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో లక్ష్మీనర్సింహాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ విషయంలో వైస్ ఎంపీపీ తాత గణేశ్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైస్ ఎంపీపీ తాత గణేశ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు పాల్గొన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వంలో మూడేళ్ల క్రితం లక్ష్మీనర్సింహాపురానికి 33/11కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయగా, గ్రామంలో రెవెన్యూ స్థలం లేకపోవటంతో అటవీ శాఖ స్థలం కేటాయించాలని సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపారు. కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో గత సమావేశంలో పక్కనున్న గౌరారంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, అక్కడికి సబ్‌స్టేషన్ మార్చాలని వైస్ ఎంపీపీ సూచించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ చర్చలో ఈ విషయం ప్రస్తావనకు రాగా తమ గ్రామానికి సంబంధించిన సబ్‌స్టేషన్‌ను పక్క గ్రామానికి ఎలా మారుస్తారని, అలా సూచన చేయడానికి వైస్ ఎంపీపీకి హక్కు ఎక్కడిదని సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ప్రశ్నించారు. దీంతో వైస్ ఎంపీపీ కలగజేసుకొని స్థలం లేక సబ్‌స్టేషన్ నిధులు వెనక్కి పోయే అవకాశం ఉన్నందున అలా సూచన చేశానని చెప్పారు. దీంతో ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి కలుగజేసుకొని సబ్‌స్టేషన్ స్థలం సమస్యను సంబంధిత శాఖ అధికారులు నిర్ణయం తీసుకుంటారని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. వ్యవసాయ శాఖ చర్చలో కొందరు ఫర్టిలైజర్ వ్యాపారులు పెట్టుబడుల పేరుతో అధిక వడ్డీలు వేస్తూ, రైతుల వద్ద పంటలు తక్కువ ధరకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. పోడు భూములకు అటవీశాఖ విద్యుత్ లైన్ల కోసం అనుమతి ఇవ్వటం